# తారుమారు

"ఏవండీ! వెళ్లడం తప్పదా?" బేలగా అంది అహల్య.

"అబ్బే! ఏంటోయ్, ఔరంగాబాద్. రెండు రోజులు. అంత దానికే అంత దిగులు ముఖం పెట్టుకుంటే ఎలా?" రఘు గొంతు పలికింది.

అతని మెడ చుట్టూ చేయి వేసి పెనవేసుకుపోయింది అహల్య. "నేనూ వస్తాను, మిమ్మల్ని వదలి ఉండలేను!"

ఫక్కున నవ్వాడతను, భార్యను గట్టిగా పట్టుకుంటూ. "పిచ్చి అలా! ఇలాగయితే ఎలా?" తల నిమురుతూ అన్నాడు.

అహల్య అని పిలవడం కష్టం అని మొదటి అక్షరం అఖరి అక్షరం కలిపి అలా అని పిలుస్తాడు.

"మీరెన్నయినా చెప్పండి, నాకు టిక్కెట్టు తీయాల్సిందే!" మొండిగా పట్టు పట్టింది అహల్య.

"అలా! మీ అమ్మగారింటికి వెళ్లి రెండు రోజు లుండు, ప్లీజ్! ఇది ఆఫీసు క్యాంపు కాక పోతే నేను నిన్ను వదిలి వెళ్తానా చెప్పు!"

తడిసిన కన్నులలో ఎర్రగా ఉన్న ఆమె కళ్ల కింద గట్టిగా ముద్దు పెడుతూ లాలనగా అడిగాడు రఘు.

తల వంచుకుని చిన్నపిల్లలా ఏడుస్తున్న ఆమె ముఖం చూడగానే అతని మనస్సు ఆర్ద్రమైంది.

"ఎలా అలా! ఏడుస్తుంటే నేను వెళ్ళగలనా!"

"పెళ్ళయి ఏడాది అవుతున్నా, ఇంకా విరహమా?"

చటుక్కున తలెత్తి చూసి రోషంగా అతని కౌగిలి విడిపించుకొంది.

"అవును విరహమే, ఏదైనా అనుకోండి, నేను మటుకు మీరు లేకుండా ఉండలేను!"

"అరే అంత కోపమెందుకూ, నేను ఉండగలనా చెప్పు. కాని తప్పదు అసలు రెండు రోజులు ఎక్స్‌టెండ్ చేయగలిగితే అటునుంటి షిరిడి చూసుకొని— ఇద్దరూ కలిసే తిరిగేవాళ్లం!"

"మరి అలా చెయ్యొచ్చు కదా! షిరిడి వెళ్లి బాబాగారిని దర్శించుకొని వద్దామా!" ఆశగా అంది.

"ఆ డెలిగేట్స్‌ని తీసుకొని మళ్లీ ఇక్కడ సెమినార్ కంటిన్యూ అవుతుంది, అందుకే నిన్ను తీసుకెళ్లలేను!"

రఘు, అహల్యను బతిమాలి, బుజ్జగించి ఒప్పించే సరికి అతని తల ప్రాణం తోకకి వచ్చింది.

** ** **

స్టేషన్‌కి వెళ్లి రఘుని ట్రెయినెక్కించి దుఃఖాన్ని ఆపుకోలేక పోయింది అహల్య.

"అందుకే నిన్ను స్టేషన్‌కు రావద్దన్నాను..." బాధగా విసుక్కున్నాడు. రఘు, అతని మూడ్ ఆఫ్ అయ్యింది. మనస్సులో ఆఫీసు వాళ్లని తిట్టుకున్నాడు.

"అలా! నువ్వు ఇంటికి వెళ్లకు, మీ అమ్మగారింట్లో ఉండు, రేపు దిగగానే ఫోన్ చేస్తాను."

"ఊ, నేను మనింట్లోనే ఉంటాను, ఎక్కడికీ వెళ్లను, మీరు ఇక్కడికే ఫోన్ చేయండి! బై!" కళ్ల నీళ్లను తుడుచుకుంటూ చేయి ఊపింది ట్రెయిను కదులుతుండగా.

ఆ ట్రెయిను తన ప్రాణాలన్నీ లాగేసుకుని వెళ్లినట్లుగా అనిపించింది అహల్యకు!

ఇల్లు చేరినాక, ఏం తినబుద్ధి కాలేదు అహల్యకు. అలాగే పడుకుంది ముడుచుకుని. అంతా కలత నిద్ర ఏవేవో కలలు, మన్మాడ్ ట్రెయిను వెళ్లడం, రఘు బై చెప్పడం, ఏదో దూరంగా వెళిపోతున్నట్లు బాధ, గుండెల్లో బరువు. ఠక్కున లేచి కూర్చుంది. అలాగే జాగరణ చేసింది.

"అమ్మో! ఒక్క రాత్రి ఉండలేకపోయాను. ఇంకా రెండు రోజులు ఎలా గడపాలి?" ఆమెకు పిచ్చెక్కిపోయినట్లు అనిపించింది.

మెల్లగా లేచి తలుపులు తీసి, పేపరు తీసుకుంది. పాల ప్యాకెట్లు తీసుకుంది.

యథాలాపంగా పేపరు హెడ్డింగు చూసింది...

"మన్మాడ్ ఎక్స్‌ప్రెస్—ట్రైను ప్రమాదం—20 మంది మృతులు!"

స్పృహ తప్పింది అహల్యకు.

** ** **

"అమ్మా అహల్యా! లే!" అమ్మ గొంతులాగే వినబడుతోంది.


కళ్లు విప్పింది అహల్య "రఘు ఏడీ?"

శోకదేవతలా తల్లి, విషణ్ణవదనంతో తండ్రి, బంధువులు అందరూ ఉన్నారు ఇంట్లో.

"అమ్మా, నాన్నా, రఘు ఏడీ, రఘు క్షేమమే కదా! ఆయన బాగానే ఉన్నారుగా!" పిచ్చిదానిలా అడిగింది.

"ఇంకెక్కడ రఘు, వెళ్లిపోయాడమ్మా!" తల్లి భోరుమంది.

"ఛ! అదేం మాట



లవమ్మా!

మతుండే మాట్లాడుతున్నావా ఏం నాన్నా! ఎలా ఉన్నారాయన? దెబ్బలేం తగల్లేదుగా! ఏం తగలవు. వచ్చేస్తారు, త్వరగా వస్తానన్నారు, రఘు వచ్చేస్తారు!"

హిస్టీరియా పట్టినదానిలా తండ్రిని ఊపేసింది అహల్య.

"అహల్యా, ఊరుకోమ్మా! భగవంతుడు నీకు అన్యాయం చేశాడు. ఏం చేస్తాం! అంతా ఖర్మ!" అహల్య అత్తయ్య దగ్గరగా వచ్చి రెండు చేతులూ పట్టుకొంది.

"లేదు, మీరంతా అబద్ధాలు చెబుతున్నారు, వెళ్లిపొండి, వెళ్లి పొండి, రఘుకేం కాదు!"

విరుచుకు పడిపోయింది అహల్య.

దాం!" అన్నారు మళ్లీ ఇరుగుపొరుగు వారు, బంధువులు అంతా పరామర్శించి వెళుతున్నారు.

"పాపం! ఒక్కతే కూతురు! ఎంత కష్టం వచ్చింది!"

"రేపు వస్తుందట శవం! వాళ్ళ అన్నయ్య వెళ్లాడట తేవడానికి" అంటూ రకరకాలుగా వ్యాఖ్యాలు చేస్తున్నారు. అహల్యకు, డాక్టరు ఇచ్చిన మత్తు ఇంజెక్షన్లు పెద్దగా పని చేయడం లేదు.

"రఘు! అలా వెళ్లలేవు, నన్ను వదిలి ఎక్కడికి పోలేవు!" ఆమె కళ్ల వెంబడి నీరు ధారగా కారుతూనే ఉంది. ఆమె మనస్సు ఘోషిస్తూనే ఉంది.

రాత్రి తొమ్మిది గంటలకు ఫోన్ మోగింది.

యింది.


** ** **

తెల్లారింది. అహల్య అన్నయ్య, రఘు ఇద్దరు లోపలికి వచ్చారు. అందరు రఘురాంని అభినందించారు. అతని కళ్లు అహల్య కోసం వెతుకుతున్నాయి.

"దానికి వెర్రిగా ఒళ్లు తప్పి పడిపోతుంటే, మత్తు ఇప్పించాం బాబు, బాగా తెల్లవారితే లేస్తుంది!" అహల్య అమ్మగారు అన్నారు.

అతనికి తలంతా దిమ్ముగా ఉంది. కాళ్లు, చేతులకి బాగా దెబ్బలు తగిలాయి. ఫస్ట్ ఎయిడ్ చేయించుకొని అహల్య కోసం క్షణం ఆగకుండా వచ్చేశాడు.

"అలా! అలా!" మృదువుగా చెవి దగ్గర పిలిచాడు.



** ** **

సాయంత్రానికి మెలకువ వచ్చింది అహల్యకు "నాన్నా, స్టేషన్‌కు వెళదాం, ఆయన జాడ తెలుస్తుంది!" ఏడుస్తూ అంది.

"తల్లీ! పొద్దున్నుంచి మూడు సార్లు వెళ్లాను. అన్నయ్య పొద్దున్న ట్రెయినుకే ఏక్సిడెంట్ జరిగిన చోటుకి బయలుదేరి వెళ్లాడు."

"స్టేషనులో ఏమన్నారు!"

"అహల్యా!" కళ్లు తుడుచుకుంటూ గాద్గదికంగా అన్నారు పాండురంగారావుగారు.

"చెప్పండి, నాన్నా! రఘుకేం కాదు. రఘు నాకన్యాయం చేయడు, నిజం చెప్పండి!" జారిపోతున్న గుండెను చిక్కపట్టుకుంటూ అడిగింది అహల్య.

"20 మంది లిస్ట్ విడుదల చేశారమ్మా! రఘురామ్ దిల్‌సుఖ్‌నగర్ అని ఉంది!" గొంతు పెగుల్చుకుంటూ చెప్పలేక చెప్పారాయిన. ఏ తండ్రికైనా అంత కంటే విషాదం ఏముంటుంది, నీ భర్త ఈ లోకంలో లేడని కూతురికి చెప్పాల్సిన వార్త కన్నా!

"హా! నాన్నా! అలా వీల్లేదు! అది తప్పు న్యూస్! మనం వెళదాం రండి! మనం ఏక్సిడెంట్ పాయింట్‌కు వెళదాం, రఘుకి దెబ్బలు తగిలి ఉంటాయి, అంతే!" గట్టిగా అంది అహల్య.

"నీ మాటలు నిజమవ్వడం కన్నా కావల్సిందేముంది తల్లీ!" ఆయన అన్నారు. పక్కగా కూలబడుతూ.

"అన్నయ్య ఫోన్ రానీ, దాన్నిబట్టి వెళ

"అహల్య వంగ తగా పడి ఉంది, వాళ్లమ్మగారు వెళ్లి ఫోన్ తీసింది. అతడు ఫోను కబురు విని ఆనందంతో కెవ్వున కేక వేసింది,

"అహల్యా! రఘురాం బాగానే ఉన్నాడు, క్షేమంగా ఉన్నాడు, పోయినతని పేరు కూడా రఘురాంట. అతనూ ఇక్కడివాడే, కాని మన రఘురాం కాదు. ఎంత అదృష్టమే తల్లీ! ఏడుకొండలవాడికి ఇద్దరం నిలువు దోపిడి ఇచ్చేద్దాం. అమ్మవారికి రెండు తులాలు మంగళసూత్రాలు చేయించి ఇద్దాం!"

ఆవిడకు ఆనందంలో ఒళ్లు తెలియడం లేదు. పాండురంగారావుగారికి ప్రాణం లేచి వచ్చినట్లనిపించింది.

"అహల్యా! లే! నీ మాట నిజమైంది. రఘురాం ఎక్కడికి వెళ్లలేదు, వచ్చేస్తున్నాడు, నీ విశ్వాసం అతన్ని బతికించింది!" అహల్యను లేపుతూ వచ్చేసేడాయన మత్తులో మాటలు వినబడుతున్నాయి కాని కళ్లు తెరవలేకపోతోంది.

"రఘురాం వస్తున్నా"డన్న వార్త ఆమెకు చెవిలో అమృతం పోసినట్టయ్యింది.

అలాగే నవ్వుతూ నిద్రలోకి జారిపో

"రఘు!" ఆమె నెమ్మదిగా కళ్లు తెరిచింది అతన్ని చూడగానే ఆమె కళ్లు మెరిశాయి.

ఆర్తిగా అతన్ని అల్లుకుపోయింది. "రఘూ, వచ్చేసేవా?" అంటూ అతనికి ఏడుపు వచ్చింది.

"పిచ్చీ! ఏడవకు!" గాద్గదికంగా అన్నాడు.

"నీ ప్రేమ నన్ను బతికించింది! నేను ఏక్సిడెంట్ అవ్వగానే చచ్చిపోయాననుకున్నాను, చీకటి, భయం, మూలుగులు, ఆర్తనాదాలు, క్షణంలో ముగిసే ఇదేనా జీవితం. అనిపిస్తోంది ఇది అర్థం చేసుకోలేక ఈ అన్న వైరాగ్యం వస్తోంది!"

"వద్దు! అలా మాట్లాడొద్దు!" వెక్కిళ్లతో అంది.

"అలా! నిజం! నిన్ను చూశాక నీ కోసమే బతికాననిపించింది!" ఆమెను మరింత దగ్గరగా పొదువుకుంటూ అన్నాడు. అలసటగా తృప్తిగా కళ్లు మూసుకుంది అహల్య, అతని పరిష్వంగంలో నిశ్చింతగా ఒదిగిపోతూ, భయాన్ని మెల్లమెల్లగా దూరం నెడుతూ.

** ** **

మూడు రోజులు గడిచాయి, రఘు,

# కదలించే కలవరపాటు
# “ఇంకెవరు?”

మనిషి జీవన విధానంలో కేవలం భౌతికమేకాకుండా.. ప్రత్యేకంగా మానసిక పార్శ్వమూ విడిగా ఉంటుంది. భౌతికత్వం, మానసికం ఈ రెండింటి సమ్మేళనమే శరీరం. సమాజంపై దాని ప్రభావం, మానసిక ప్రభావం హృద్యంగా ప్రసరించి చివరకు కవితాత్మకమై పరిపూర్ణమై పరచుకుంటుంది. మరోవైపు అశాంతి సైతం ఎన్నో విధాలుగా వలయా కారంలో మనల్ని అంటిపెట్టుకొని ఉంటుంది. ఈ ప్రయాణం ఏరోజుకారోజు కొత్త అధ్యాయంతో మొదలవుతుంది. అలాంటప్పుడే కవితాస్పర్శ సెలయేరులా పారే నీటిలా స్వచ్ఛమై మన హృదయాలను తాకుతుంది. అలాంటి స్పర్శ 'ఇంకెవరు' రచించిన కృష్ణుడి కవితాతత్వంలో ఉంది. ఒకచోట శరీరమంతా/ కవిత్వం పేగుల తీగలపై రణన్నినాదం / విశ్వాన్ని కలిపిచే/ చిరునవ్వుతో/ భవిష్యత్ చిత్రపటం../ అంటున్న ఈ అభివ్యక్తిలో ఖచ్చితత్వం వుంది. అందమైన కవితాత్మ ఉంది.




ప్రతి ఒక్కరి జీవితంలో కన్నతల్లి తండ్రులు, వారు మాట్లాడిన మాటలు - వారు ప్రతిర్తించిన తీరు....వారు ఉన్నా, లేకున్నా, వెంటాడుతూనే ఉంటాయి. ఆ వెంటాడే ఆనందమయినా, ఆవేదనయినా అక్షరపూరం దాల్చితే కన్నీరు తెప్పించక మానదు. ఒకచోట అంటారు.. మైళ్ళకు మైళ్ళూ / సైకిల్ తొక్కిన ---- సదలిపోయి / వదలిపోతుంటే../ ... నాన్నా! మేమిప్పుడు / ఎవరికి భయ పడాలి?/ ప్రశ్నించడం మీ దగ్గరే నేర్చుకున్న / మా సందేహాల్ని / ఎవరి వద్ద తీర్చుకోవాలి?/

ఎవరితో మేము వాదించాలి/ అంటూ తండ్రిస్థానానికి ఇంటి విలువనిచ్చి... ప్రశ్నించే / తీరు కవిత్వానికే... కన్నీరు కదిలేలా ఉందేమో అనిపించక మానదు.

మరో చోట ఒక అల ముంచెత్తుతుంది / మరో అల భీకరంగా దూసుకు వస్తుంది/ భయపడి వెనకడు వేస్తే / అది అక్కడే విరగబడిన వవ్వుతుంది. అంటూ.... విధి చిత్రాన్ని.. అనుభూతిలో కలిపి .. తెలియజేస్తున్న తీరు వాస్తవాన్ని కళ్ళ ముందు ఉంచుతోంది.

కవిత్వశక్తి మంచి చేతులకు ఏ విధమయినా ఒక విధంగా స్పందిస్తోంది. మానవ శక్తితో చేదు చీకటిగా, మంచి వెన్నెలలా అనిపిస్తుంది ఆ మేల్కొన్నప్పుడు కలిగే చలనమే ఈ సాహితీ ప్రయాణం. దారిలో.. అంధకారం, అహంకారం, అశాంతి ఏది ఎదురైనా. మనిషిలో ఉన్న కొత్త వెలుగు దివ్యభావనగా మారి.. హృదయాలను తట్టి దారిచూపేదే..

సాహిత్యంలో ప్రతి అంశం.. ఉదాహరణకు.. జేబుల్లో కాగితపు మబ్బులు / సన్నని తుంపరలా / చిందులు వేస్తూ.. అనే భావాలు మాత్రమే కావు. అవి జీవితసత్యాలు. వాటిని మనకు తెలిపిన తీరు హృద్యం. ఇలాంటిదే 'గతం తర్వాత." అన్నది కూడా. "రెండో కృష్ణుడి కోసం.." "సాగరంలో శవం" లాంటి కవితలు కవిత్వంతో పాటు.. కలవరపాటు కూడా కలిగించక మానవు.

కవిత్వానికి కల అయినా, కలవరపాటు అయినా.. కవిత్వీకరించే శక్తి ఉండాలని తెలిపే 'ఇంకెవరు' కవితా సంపుటి.. పాఠకలోకానికి మరింతా పేరు తెస్తుందని ఆశిద్దాం.

-శైలజామిత్ర

---

అహల్య ఇద్దరు కాస్త కోలుకున్నారు. అహల్యా వాళ్ల అమ్మగారు "తిరుపతి వెళ్ళి నిలువు దోపిడి ఇచ్చేసి వద్దాం. అమ్మవారికి మంగళసూత్రాలు చేయించి మొక్కు తీర్చేసుకుందాం! ఆ భగవంతుడి అనుగ్రహం ఉంది కాబట్టి ప్రాణాలతో దక్కాడు, ఆ పోయినవాడు ఇంకో రఘురాం, ఆయుష్షు లేదు—పోయాడు" అంది.

అహల్య దెబ్బ తిన్నట్టు చూసింది. "అమ్మా! నీ కూతురి కష్టం గట్టెక్కింది. పోయినతని భార్య ఇంకో అమ్మ కూతురేగా! పాపం! ఎంత బాధపడుతోందో!"

ఆవిడ బాధపడింది, "నేనేమన్నానే ..." అంటూ. "అమ్మా!" అంటూ ఆవిడ మెడ చుట్టూ చేయి వేసి, " మొక్కులన్నీ తీర్చుకుందాం కాదనను, కాని ముందు ఆమెను వెళ్లి పలకరించి వద్దాము. మనకు చేతనైన సాయం చేద్దాం సరేనా!" అంది.

ఆవిడ వాత్సల్యంగా కూతురి తల నిమిరి "అలాగే తల్లి" అంది నిండుగా. రఘు, పాండురంగారావుగారు అహల్య మాటలు విని సంతోషించారు. ఆమెలో మానవత్వాన్ని అభినందించారు.

మూరుమూల చిన్న గదిలో ఉందామె, ఏడుస్తూ! ఇద్దరు చిన్న పిల్లలు, అహల్య గుండె తరుక్కుపోయింది. ఆమెను చూస్తుంటే ఓదార్పుగా ఆమె భుజం మీద చేయి వేసి చాలా సేపు కూర్చుంది, రఘుతో పాటు!

వెళ్లబోతూ, "నేను మీ చెల్లెలు లాంటి దాన్ని, ఏమైనా అవసరమైతే ఈ ఎడ్రసుకు ఫోన్ చేయండి! అని చెప్పి చేతిలో పదివేలు పెట్టింది, ఎడ్రసుతో పాటు.

అంత దుఃఖంలోనూ ఆమె ఆశ్చర్యపోయి, రెండు చేతులతో దండం పెట్టి తిరిగి వస్తూ ఉంటే కారు డ్రైవ్ చేస్తున్న రఘు భుజం మీద తల వాల్చి, "ఆమె జీవితం నా అదృష్టాన్ని తట్టి మరీ చూపిస్తోందండీ!" అంది వేదన మిళితమైన కంఠంతో అహల్య.

ఒక చేత్తో డ్రైవ్ చేస్తూ ఇంకో చేయి ఆమె భుజాల మీద వేసి దగ్గరగా లాక్కుంటూ,

"అలా, జరిగిపోయింది పీడకలగా మరిచిపో! అద్భుతమైన జీవితం మన ముందు ఉంది, అనుభవించడానికి!" అన్నాడు మంద్రంగా నిశ్చింతగా అతని మీదకు వాలింది అహల్య, కనిపించిన దేముళ్లకి అనంతకోటి ప్రమాణాలు అర్పిస్తూ.